ప్రకాశం జిల్లా తేది:15.08.2024

ప్రకాశం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు గౌరవ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయం & గ్రామ వాలంటీర్ శాఖా మంత్రివర్యులు శ్రీ డాక్టర్ శ్రీ డోలా వీరాంజనేయులు గారు ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకులకు జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సరియా IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ IPS గారు, ప్రకాశం జిల్లాకు చెందిన ఉన్నత అధికారులు మరియు రాజకీయ ప్రముఖులు హాజరై జిల్లా పోలీస్ సిబ్బందికి, వేడుకలకు విచ్చేసిన ప్రజలకు, మీడియా మిత్రులకు, యావన్మందికి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

పెరేడ్ కమాండర్ ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్ ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, పరేడ్  పరిశీలన వాహనం ఎక్కి పరేడ్ ప్లటూన్లను పరిశీలించి తిరిగి సభా వేదిక చేరుకొన్నారు. అనంతరం తన ప్రసంగంలో స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాల గురించి గుర్తు చేసుకున్నారు. జిల్లా ప్రగతిని, అభివృద్ధి పనులు మరియు ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను మంత్రి గారు వివరించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధిని తెలుపుతూ ప్రత్యేకంగా తయారు చేసిన శకటాల ప్రదర్శనను  తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు.

స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ  విద్యార్థులు, కళాకారులు చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విధుల్లో పోలీసుశాఖ అధికారులకు, సిబ్బందికి పోలీసు సేవా పతకాలు మరియు ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు ప్రదానం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ  శాఖల్లో ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి మంత్రి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వారి కుటుంబ సభ్యులను మంత్రి గారు మరియు జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎం.పి.శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు, మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవిన్యూ అధికారులు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, *ASP* (క్రైమ్) శ్రీధర్ రావు, *AR ASP* అశోక్ బాబు, పోలీస్ అధికారులు, ప్రముఖులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.


















78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు - 2024




















